RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ గురువారం 05.03.2026 సంపుటి : 03 సంచిక : 89 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Thursday 05.03.2026 Volume: 03 Issue 89 Pages 08 Cost 5/

## నిఖార్సయిన కాంగ్రెస్ నేతలకు

## బీసీల మాట ఉత్తదే

# మొండిచేయి

## వలస నేతలకే అందలం?

## రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి

### తెలంగాణ నుంచి మరో అభ్యర్థిగా

### అభిషేక్ మను సింఘ్వీ

### నేడు నామినేషన్ల దాఖలు

### రేవంత్ మార్క్ రాజకీయం



తెలంగాణ నుంచి రాజ్యసభకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేంద్ రెడ్డిని ఎంపిక చేశారు. ఇప్పటికే మరో అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీని ఎం పిక చేసిన సంగతి తెలిసిందే.



**హైదరాబాద్, మార్చి 04:** తెలంగాణ నుంచి రాజ్యసభకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేంద్ రెడ్డిని ఎంపిక చేశారు. ఇప్పటికే మరో అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీని ఎం పిక చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ సీట్లు ఖాళీ కాను న్నాయి. ఒకరు బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్. సురేశ్ రెడ్డి, మరొకరు కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ. అయితే అభిషేక్ మను సింఘ్వీకి మరోసారి పెద్దల సభకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. కాగా వీరిద్దరు నేడు (గురు వారం) నామినేషన్ వేసే అవకాశం ఉంది. అభిషేక్ మను సింఘ్వీకి ఎంపీ సీటు కేటా యించడంతో.. మరో ఎంపీ స్థానాన్ని ఎవరి కి కేటాయించాలనే అంశంపై కాంగ్రెస్ పా ర్టీలో తీవ్ర చర్చ జరిగింది. ఈ సీటు కోసం దాదాపు 16 మంది పోటీ పడ్డారు. వారిలో సీనియర్లే కాదు సూపర్ సీనియర్లు సైతం ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి ఎం పికపై పార్టీ అగ్రనాయ కత్వంతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీలో చర్చిం చారు. అయితే వలస నేతలకే కాంగ్రెస్‌లో అవకాశాలు దక్కుతున్నా యని.. కాంగ్రెస్‌లో మోసిన జెండాలు దింపనోళ్లకి అన్యాయమే జరు గుతోందనే విమర్శలు న్నాయి. మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వాళ్ళకన్నా పార్టీలు ఫిరాయించి వచ్చిన వాళ్ళకే పదవులు దక్కుతున్నాయని కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు. ఈ వాదం మరింత ముదిరేలా వేం నరేందర్‌కి రాజ్యసభ సీటు కేటాయించారు. రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి ఎంపిక హస్తం పార్టీలో ఏ ముసలం పుట్టిస్తుందో చూడాలి.


# జాతీయ రాజకీయంలోకి నితీష్?

బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయా..? తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువు దీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు.

## సీఎం పదవికి రాజీనామా?

- బిహార్ రాజకీయాల్లో కీలక మలుపు?
- రాజ్యసభకు సీఎం నితీష్‌కుమార్?
- నేడు నామినేషన్ దాఖలు?
- రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం

05వ




# గర్భాశయ క్యాన్సర్‌పై 'టీకా' అస్త్రం

**14 ఏళ్ల బాలికలకు ఉచితంగా..**

**వైద్యారోగ్యశాఖ మార్గదర్శకాలు**

**హైదరాబాద్, మార్చి 4 :** మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వే సింది. ఈ క్యాన్సర్‌కు ప్రధాన కా రకమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వైరసను అడ్డుకో వడమే లక్ష్యంగా.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున టీకా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జి ల్లాల్లో హెచ్‌పీవీ టీకాలను మార్చి 8న అధికారికంగా పంపిణీని చే యనున్నారు. ఈ మేరకు బుధవా రం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీతా సత్యనా రాయణ జిల్లాల వైద్యాధికారులకు స్ప ష్టమైన ఆదేశాలతో పాటు వ్యా క్సినే షన్ ప్రక్రియకు సంబంధించి సమ గ్ర మార్గదర్శకాలను విడుదల చేశా రు. కేంద్ర ప్రభుత్వ సూచన ల మేరకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో రెండు దశల్లో అమలు చేయనున్నా రు. మొదటి దశను ఈ నెల 8 నుంచి ప్రారంభించి 3నెలల పాటు (90 రోజులు) 'క్యాంపెయిన్ మోడ్' లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఆ తర్వాత దీనిని సాధారణ వ్యాక్సి నేషన్ ప్రక్రియలో భాగంగా ఇ మ్యూనైజే షన్ ప్రోగ్రామ్‌లో విలీనం చేస్తారు. అప్పటి నుంచి ప్రతి బుధ వారం, శనివారం ఆస్పత్రుల్లో ఈ టీకా అందుబాటులో ఉంటుంది. తొలి 30 రోజుల పాటు వైద్యవిద్య సంచాలకుల పరిధిలోని బోధనా స్పత్రులు, సామాజిక ఆరోగ్య కేం ద్రాలు(సీహెచ్‌సీ), ఏరియా ఆస్పత్రు లో టీకాలు వేస్తారు. ఆ తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల ద్వారా వీటిని అందిస్తారు. 14 ఏళ్లు నిండి న బాలికలకు 'గార్డా సిల్ 4' వ్యా క్సిన్‌ను సింగిల్ డోస్‌గా ఎడమ చేతికి ఇస్తారు. అనంతరం, ఎడమ చేతి చూపుడు వేలికి ఇంకు గుర్తు పెట్టి, ధ్రువీక రణ పత్రం అందజే స్తారు. టీకా పొందాలనుకునే వారు 'యూ–విన్' పోర్టల్ ద్వారా లేదా నేరుగా ఆస్పత్రికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చు. ఇందుకోసం ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం వంటివి వెంట తీసుకెళ్లాలి. వ్యాక్సి నేషన్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై వైద్యాధికారులకు కమి షనర్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బాలిక లకు టీకా వేయాలంటే తల్లి దండ్రుల లేదా సంరక్షకుల లిఖిత పూర్వక అనుమతి తప్పనిసరి చేశా రు. ఖాళీ కడుపుతో టీకా తీసుకో కూడదని అల్పాహారం లేదా భోజ నం చేసిన తర్వాతే రావాలని మార్గ దర్శకాల్లో స్పష్టం చేశారు. టీకా వేసిన తర్వాత అరగంట పా టు ఆస్పత్రిలో ఉండాలని సూచిం చారు. హెచ్‌పీవీ టీకాపై ఎలాంటి




అపోహలు వద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2006 నుంచి ఇది వాడుకలో ఉందని, గర్భా శయ క్యాన్సర్ నివా రణలో ఇది 93 శాతం సమర్థంగా పని చేస్తుం దని అధికారులు వెల్లడించారు.

# ఏప్రిల్ 2న గ్రామ సభలు

**ఆరోగ్యం, విద్య, సంక్షేమం, భద్రత, పథకాలపై నివేదన**

**'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మార్గదర్శకాలు జారీ**




**హైదరాబాద్, మార్చి 4 :** ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించాలని ప్రభుత్వం అన్ని శాఖలను ఆదేశించింది. ఈ సభల నిర్వహణ విధానాన్ని, ప్రజలకు వివరించాల్సిన అంశాలపై వివరాలు వెల్లడించింది. 99 రోజులపాటు సాగే ఈ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా నిర్వహించాలని అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు, జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఇందులో భాగంగా 10 అంశాల (థీమ్)కు నోడల్ శాఖలను ప్రకటించి, నోడల్ అధికారులను నియమించింది. ఈ కార్యక్రమ మార్గదర్శకాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు బుధవారం జారీ చేశారు. జిల్లా కలెక్టర్లతో సీఎస్ బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.

# పదో తరగతి హాల్ టికెట్లు విడుదల



**హైదరాబాద్, మార్చి 4 :** పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల విభాగం బుధవారం విడుదల చేసింది. ఈ హాల్ టికెట్లను అన్ని పాఠశాలలకు పంపామని, అధికారిక వెబ్‌సైట్ www. bse.telangana.gov.in నుంచి కూడా విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసారి విద్యార్థుల సౌకర్యార్థం వాట్సాప్ సేవలు కూడా అందుబాటులో ఉంచామని, 8096958096 వాట్సాప్ నంబరుపై సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14న ప్రారంభమై ఏప్రిల్16న ముగియనున్నాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 5,28,239 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

# భద్రాద్రిలో రామయ్య పెండ్లి పనులు ప్రారంభం

**తలంబ్రాల తయారీ ప్రారంభం.. వైభవంగా డోలోత్సవం**



**భద్రాచలం, మార్చి 4 :** ఈ నెల 27న భద్రాచలంలో నిర్వహించే రామయ్య కల్యాణానికి అవసరమైన తలంబ్రాల తయారీ ప్రక్రియ ప్రారంభమైంది. మిథిలా స్టేడియంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత కల్యాణ కార్యక్రమంలో పాల్గొనే రుత్వికుల సతీమణులు పసుపును రోట్లో దంచారు. అలాగే తలంబ్రాలను కూడా కలిపారు. అనంతరం పసుపు, కుంకుమ, నెయ్యి, బుక్కగులాల్, అత్తర్, పన్నీర్, నూనె, సుగంధ ద్రవ్యాలు కలిపి తలంబ్రాలను సిద్ధం చేశారు. నిత్యకల్యాణ మండప వేదిక వద్ద శ్రీ సీతారామచంద్రస్వామికి డోలోత్సవం, వసంతోత్సవ కార్యక్రమాలు భక్తి ప్రపత్తులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ఐపీఎస్‌ల సంఖ్యను 105కు పెంచండి

- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మావోయిస్టుల అంశంపై నివేదిక అందజేసిన ముఖ్యమంత్రి



5వ

జనోదయ



# సమస్యలతో సహజీవనం

- పడకేసిన పారిశుధ్యం
- వేళాపాళాలేని నీటి సరఫరా
- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- డివిజన్లలో మౌలిక వసతులు కరువు
- కుక్కలు, కోతులు, దోమల బెడద
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- మరో 3 నెలల్లో గ్రేటర్ వరంగల్ ఎన్నికలు



**జనోదయ, వరంగల్, మార్చి 4:**

వరంగల్ మహానగరంలోని ప్రజలు సమస్యలతో సహజీవనం చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్‌లో డివిజన్లు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా... కనీస వసతులు సైతం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇది చేస్తాం.. అది చేస్తాం.. అని వాగ్దానాలు చేసిన నాయకులు ఎన్నికల అనంతరం ఇటువైపు కూడా చూడటం లేదంటూ డివిజన్లలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివి జన్లో ఏ వీధిలో చూసినప్పటికీ అం తర్గత రోడ్లు పెద్ద పెద్ద గుంతలతో కనిపిస్తాయి. దీంతో స్థానిక ప్రజలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు డివిజన్లలో లోతట్టు ప్రాంతాలలో మురుగు నీరు పారడం వలన సమస్య తీవ్రమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**పడకేసిన పారిశుధ్యం...**

నగరంలోని డివిజన్లలో డ్రైనేజీలు శుభ్రపరచకపోవడం వలన మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తున్నా మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అంతేకాకుండా డివిజన్లలో ఉన్నటువంటి కాలనీలలో ప్రజలు చెత్తను వేస్తుండడంతో సమస్య మరింత జటలంగా మారింది. చెత్తను తొలగించడంలో మునిసిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కసారి చెత్త కుప్పలలో పెద్ద ఎత్తున చెత్త పేరు కుపోయినా.. దానిని తొలగించే వారే కరువయ్యారని ప్రజలు తెలుపుతున్నారు.

**వేళాపాళాలేని నీటి సరఫరా...**

మహానగరంలో వేసవి పూర్తిగా రాక ముందే నీటి సరఫరా అగమ్య గోచరంగా మారింది. ఫిబ్రవరి నెలలోనే సరిగా నీటి సరఫరా చేయలేకపోయారు. అధికారికంగా రోజు విడిచి రోజు నీటి సరఫరా చే స్తామని చెప్పిన మున్సిపల్ అధికారులు.. కనీసం మూడు రోజులకు ఒకసారి కూడా నీటిని సరఫరా చేయలేకపోయారు. అసలే వేసవి.. నీటి వినియోగం ఎక్కువ.. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నగరంలోని అనేక ప్రాంతాల్లో బోర్లలో కూడా నీరు లభించడం లేదు. అనేక ప్రాంతాల్లోని ప్రజలు కేవలం మునిసిపల్ వాటర్ పైనే ఆధారపడి ఉన్నారు. వే ళాపాళా అంటూ లేకుండా నీటి సరఫరా జరగడంతో ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు.

**అధ్వానంగా అంతర్గత రోడ్లు...**

గ్రేటర్ వరంగల్‌లోని కొన్ని డివిజన్లలో గల కాలనీలలో అంతర్గత రోడ్లు గుంతల మయమై నరకాన్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా వరంగల్ ప్రాంతంలోని వీవర్స్ కాలనీ, స్నేహ నగర్, మైనార్టీ కాలనీ, మంగళ కుంట, హనుమకొండలోని పోచమ్మ కుంట, రెడ్డి పురం, పెద్దమ్మ గడ్డ తదితర ప్రాంతాల ప్రజలు నిత్యం హనుమాన్ జంక్షన్ వైపునకు పయనిస్తుంటారు. రోడ్లు కంకర తేలి గుంతల మయంగా మారడంతో పాదచారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.

**డివిజన్లలో మౌలిక వసతులు కరువు...**

మహానగరంలోని డివిజన్లలోని కాలనీలలో కనీస మౌలిక సదుపాయాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలలో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగకపోవడం దానికి తోడు వీధుల్లో రోడ్లకు ఇరువైపులా ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి భయానక వాతావరణం ఏర్పడిందని, తద్వారా రాత్రి వేళల్లో మహిళలు బయటకి రాలేక భయాందోళనలకు గురవుతున్నట్లుగా తెలుపుతున్నారు. కాలనీలలో కనీస మౌలిక వసతులను పరిష్కరించాలని పాలకులకు, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే నాధుడు లేడని స్థానికులు వాపోతున్నారు.

**కుక్కలు, కోతులు, పందులు, దోమల బెడద తీరేది ఎలా...**

గ్రేటర్ వరంగల్ పరిధిలో కుక్కలు, కోతులు, పందులు, దోమల బెడద తీరని సమస్యగా మిగిలిపోయింది. త్రినగరిలో కొంతకాలంగా కోతులు, కుక్కలు ప్రజలను కరవడం వలన కొంతమంది చనిపోవడం.. మరి కొంతమంది అనారోగ్యంతో బాధపడడం జరుగుతుంది. ఇక పందులు, దోమల విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వలన పారే మురుగునీరు గుంతలలో చేరడం వలన.. వాటిలో పందులు నివాసం ఏర్పరచుకొని స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరగడం వలన.. చెత్త పేరుకుపోవడం వలన దోమల లార్వా వృద్ధి చెంది ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దోమల నివారణకు మునిసిపల్ అధికారులు ప్రతి ఏడు కోట్ల రూపాయలు కేటాయించిన ఉపయోగం ఉండడం లేదు. సాయంత్రం అయిందంటే దోమలు ఇళ్లలోకి చొరబడి దాడి చేస్తున్నాయి. వీటి కారణంగా డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల బారిన పడి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.



**పట్టించుకోని అధికారులు, పాలకులు...**

దోమల బెడదకు కారణం తగినంత మలేరియా సిబ్బంది లేకపోవడం.. ఉన్నవారిలో చాలామంది విధులకు డుమ్మా కొట్టడం.. స్ప్రే, ఫాగింగ్ చేసే సిబ్బంది తక్కువగా ఉండడం వలన సమస్య మరింత జటిలంగా మారింది. మున్సిపల్ విభాగంలో అధికారులు సుమారు 200 మంది వరకు విధులు నిర్వర్తిస్తున్నారు. వారిలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు. 66 డివిజన్లలో సిబ్బంది బావులలో (ప్యారారత్నం) మందు, డ్రైనేజీలలో దోమల స్ప్రే, నీటి గుంతలు, చిన్నపాటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలి. కానీ ఇవేవీ అధికారులు సరిగా పాటించడం లేదని తెలుస్తోంది. పాలకులు సరిగా పట్టించుకోవడంలేదని పబ్లిక్ వాపోతున్నారు.

**మరో 3 నెలలలో రానున్న గ్రేటర్ వరంగల్ ఎన్నికలు...**

రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలోకి వచ్చిన తర్వాత వరుసగా ఎన్నికలు నిర్వహించుకుంటూ వస్తుంది. ఉప ఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు అయిపోయాయి. ఇక రాబోయే కాలంలో పరిషత్, హైదరాబాద్, వరంగల్ గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. గ్రేటర్ వరంగల్ ఎన్నికలలో విజయం సాధించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే నగరంలోని డివిజన్లలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తే బాగుంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. లేనియెడల ఫలితాలు తారుమారు అయ్యే పరిస్థితి ఉందని అనుకుంటున్నారు. ఇప్పటికైనా జిడబ్ల్యూఎంసీ అధికారులు, పాలకులు స్పందించి గ్రేటర్ వరంగల్ లో నెలకొన్న సమస్యలపై ఫోకస్ చేసి కనీస సౌకర్యాలు కల్పించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## కుక్కలను, దోమలను నివారిస్తున్నాం..

**రాజారెడ్డి, ఇన్చార్జి మలేరియా అధికారి.**

వరంగల్ నగరంలో ముఖ్యంగా కుక్కలు, దోమల నివారణకు సర్వే చేసి ప్రతి వారం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రధానంగా కుక్కలను, కోతులను ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పట్టుకొని వాటిని వేరే ప్రదేశాలలో విడిచిపె ట్టడం చేస్తున్నాం. దోమల బెడద ను నివారించుటకు ప్రతీ కాలనీలో ఫాగింగ్.. దోమల మందు స్ప్రే చేస్తున్నాం. దోమల నివారణకు ప్రజలు కూడా పరిసర ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలు వేయకుండా సహకరించాలి.

### ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం

# ఏప్రిల్ నెలలోనే పంపిణీ ?



**జనోదయ, హనుమకొండ, మార్చి 04:** ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన.....**

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**సమస్యలు**

ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతో పాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15–20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది.

### సింగరేణి జీఎంతో కలిసి ఫిల్టర్ బెడ్‌ను

## పరిశీలించిన ఏఐటీయుసి నేతలు



**జనోదయ, గోదావరిఖని, మార్చ్ 4:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక కుటుంబాలకు రాబోయే వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీటి సరఫరాలో ఆటంకం లేకుండా సక్రమంగా జరగడానికి ఏ విధంగా కృషి చేయాలనే ఆలోచనతో సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌తో కలిసి బుధవారం గోదావరి నది వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్‌ను, నదిలో నీటి ప్రవాహాన్ని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లా గౌడ్, ఇతర నేతలు, అధికారులు పరిశీలించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన నీటిని కార్మిక కాలనీలకు సరఫరా చేయాలనీ ఈ సందర్భంగా జిఎంను గుర్తింపు సంఘం నాయకులు కోరారు.

## ఈనెల 6న మహిళలకు క్రీడా పోటీలు

**జనోదయ, మందమర్రి మార్చి 4:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సిఈఆర్ క్లబ్‌లో ఈ నెల 6న మహిళలకు త్రో బాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్ ఆటల పోటీలు, గ్రూప్ డాన్స్, స్కిట్ పోటీలు నిర్వహిస్తున్నామని సింగరేణి ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, గ్రూప్ డాన్సులు, స్కిట్‌లలో మొదటి, రెండవ బహుమతులు ఈనెల 8న ఇల్లందు క్లబ్‌లో నిర్వహించనున్న మహిళా దినోత్సవం వేడుకల్లో అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ఉద్యోగుల భార్య, పిల్లలు చుట్టుపక్కల గ్రామాల, పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పొన్నారంలో పత్తి పంట దగ్ధం

**-గుర్తుతెలియని వ్యక్తుల ఘాతుకం -**

**-రెండు లక్షల ఆస్తి నష్టం-**



**జనోదయ, మందమర్రి మార్చి 4:** ఆరుగాలం శ్రమించి పండించిన పత్తి పంట మరో రెండు రోజుల్లో అమ్మకానికి తీసుకు వెళ్లనుండగా గుర్తుతెలియని వ్యక్తులు పత్తి పంటను పెట్రోల్ పోసి దగ్ధం చేసి రైతు ఆశలపై నీళ్లు చల్లిన ఘటన మండలం లోని పొన్నారం లలో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బాధిత రైతు పెంచాల బాపు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో 12 ఎకరాలు పత్తి చేను కౌలుకు తీసుకొని అప్పులు చేసి పత్తి పంట సాగు చేశానని, ఇటీవల సాగు చేసిన పత్తిని కూలీల సహాయంతో సేకరించి 45 క్వింటాళ్ల పత్తిని ఇంటికి తరలించి ఇంటి ఆవరణలో భద్రపరిచానని మరో రెండు రోజుల్లో పత్తిని అమ్మి అప్పులు తీరుద్దామని ఏర్పాట్లు చేసుకున్నానని వివరించారు. ఇంతలోనే గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి పత్తి పంటను దగ్ధం చేశారని బాధితుడు కన్నీటి పర్యంత మయ్యారు. పత్తి పంటకు దుండగులు నిప్పంటించగా దట్టమైన పొగ, మంటలు చెలరేగగా, గమనించిన చుట్టు పక్కల ప్రజలు నిద్ర లేచి హుటాహుటిన నీళ్లు చల్లి మంటలు అదుపు చేయడంతో బారి ప్రమాదం తప్పినట్లయిందని బాధితుడు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించకుంటే బారి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లేదని బాధితుడు విలపించారు. ఈ ఘటనలో 20 క్వింటాళ్ల పత్తి పంట దగ్ధం అయిందని సుమారు 2 లక్షల మేర నష్టం జరిగిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు విలపించాడు. ఈ మేరకు బాధిత రైతు మండల తహసీల్దార్, రామకృష్ణాపూర్ పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఘటనా స్థలాన్ని గ్రామ సర్పంచ్ పెంచాల మధు , మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణాధికారి ముత్యం తిరుపతిలు సందర్శించి బాధిత రైతు నుండి వివరాలు సేకరించారు.

## చెల్లితో ప్రేమాయణం..

## కోరిక తీర్చాలని వేధింపులు!




**జనోదయ, జగిత్యాల, మార్చి 05** వరుసకు చెల్లె అయ్యే బాలికపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం బయటికి చెప్పితే తమ్ముడిని చంపేస్తానని బెదిరించాడు. భయపడ్డ బాధితురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన జగి త్యాల జిల్లాలో జరిగింది. ధర్మపురి మండ లం నర సయ్యపల్లి గ్రామానికి చెందిన బాలిక జగిత్యాలలో ఉంటూ ఇంటర్ చదువుకుంటోంది. ప్రేమాయణం పేరుతో కోరిక తీర్చాలని ఆమె వెంట పడ్డ మనోజ్ కుమార్ బాధితు రాలిపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా.. విషయం బయటపెడితే తమ్ముడిని చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయాందోళనకు గురైన బాలిక ఏమి చేయాలో అర్థంకాక వారం క్రితం సూసైడ్ నోట్ రాసి పురుగుల మందు తాగి అత్మహత్యాయత్నం చేసింది. హైదరాబాద్లోని దవాఖానలో చికిత్స పొందుతూ ఇవాళ మృతి చెందింది. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. వేధింపులకు పాల్పడ్డ మనోజ్ పై కఠిన చర్యలు తీసు కోవాలని పోలీసులను కోరారు.

## రామగుండం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హోళీ సంబరాలు



**జనోదయ, గోదావరిఖని, మార్చ్ 4:** రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరి ఖని చౌరస్తాలో బుధవారం ఉదయం నిర్వహించిన హోళీ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ప్రజలతో మమేకమై పని చేస్తుందని అన్నారు. రామగుండం నగరం 2029 నాటికి సకల సౌకర్యాలతో సంపూర్ణశీగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రూ 800 కోట్లతో నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజలందరూ సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సంబరాలలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పొరేటర్లు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఐటీ కారిడార్లోని జంక్షన్ల విస్తరణను పరిశీలించిన సీసీపీ వెంకన్న

**జనోదయ : శేరిలింగంపల్లి మార్చి 4 :**

హెచ్సీటీ ప్రాజెక్టో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్లో చేపట్టిన జంక్షన్ల విస్తరణ పనులను బుధవారం సీసీపీ వెంకన్న అధికారులతో కలిసి పరిశీలించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఆదేశాల మేరకు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. పనులలో ఇబ్బందులు తలెత్తకుండా, ప్రయాణీకులు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా సూచించారు. జంక్షన్ల అభివృద్ధితో ఐటీ కారిడార్లో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోనున్నట్లు సీసీపీ వెంకన్న తెలిపారు. హెచ్సీటీ ప్రాజెక్టో భాగంగా ఖాజాగూడ, సైబరబాద్ కమిషనరేట్, ట్రిపుల్ ఐటీ జంక్షన్లలో విస్తరణ



పనులు కొనసాగుతున్నాయన్నారు. పనులు జరుగుతున్న సమయంలో ప్రయాణీకులు సిబ్బందితో సహకరిం చాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్యాంకుమార్, ప్రాజెక్ట్ ఈఈ సమ్య నాయక్, ఏసీపీ వెంకటరమణ, టీపీ ఎస్ అక్బర్,ప్రాజెక్ట్ ఏఈ రాజేష్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మామునూరి రవి



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 04**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదినం బుధవారం కావడంతో 14వ డివిజన్ బాలాజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామూనూరి రవి డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మరియు స్థానిక బాలాజీ నగర్ నాయకుడు పురాణం రవి ఆధ్వర్యంలో హనుమాకొండ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మామునూరి రవి మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గం గ్రామ గ్రామాల్లో పూర్తి అభివృద్ధి చెందుదంటే కేవలం ఎమ్మెల్యే నాగరాజు కృషి వల్లనే అని అన్నారు. అలాగే ప్రతీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించే దిశగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుకోవాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**జనోదయ,హనుమకొండ, మార్చి 04**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ లపై సోలార్ ప్లాంట్ను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.
హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించి జిల్లాలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ( టీజీ రెడ్ కో ) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఒక కిలో




వాట్ సోలార్ ప్యానల్ కు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కు 60 వేల రూపాయలు, మూడు కిలోవాట్లు అంతకంటే ఎక్కువ ఉన్నవాటికి 78 వేల రాయితీ ఉందని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవడం ద్వారా గృహ అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్తును పవర్ గ్రిడ్కు అందజేయడం ద్వారా ఆదాయం కూడా పొందే అవకాశం లభిస్తుందన్నారు. ఈ పథకానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా సమాఖ్యల ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, టీజీ రెడ్ కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, పాల్గొన్నారు.

# జాతీయ స్త్రీ శక్తి అవార్డు అందుకున్న అనూష

**హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు ప్రదానోత్సవం**

**జనోదయ : డి హీరేహాళ్ మార్చి 04**



అనంతపురం జిల్లా, రాయదుర్గం పట్టణానికి చెందిన అనూ షను జాతీయ స్త్రీ శక్తి అవార్డుకు ఎంపిక చేశారు. సమాజ సేవ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేటలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ అవార్డు అందిస్తారు. మహిళా సాధి కారత, సేవా కార్యక్రమాల్లో అనూష చేసిన విశేష కృషికి గా ను ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేయనున్నారు. ప్రస్తు తం అనూష డి. హీరేహాళ్ మండలంలోని కళ్యం గ్రామంలో ఉన్న బలమేధావి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు హిందీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు.గ్రామీణ స్థాయిలో మ హిళల హక్కులు, విద్య, సేవా కార్యక్రమాల ద్వారా ఆమె చేసి న సేవలు అనేక మందికి ఆదర్శంగా నిలిచాయి.ఈ సంద ర్భంగా అనూషను బాల మేధావి పాఠశాల క్యారెస్పాండంట్ వన్నూరు స్వామి పలువురు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. రాయదుర్గం ప్రాంతానికి ఈ అవార్డు గర్వకారణమన్నారు.




జనోదయ



# డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం

జనోదయ : శేరిలింగంపల్లి

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత యండి యం ఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న మధ్యాహ్నం (మార్చి 3వ) తేదీ విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్,మాదాపూర్ ఎస్ఓటి బృందంమధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు.పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు.వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా,కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు.డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల యం డి యం ఏగా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్ష్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ?ప్రస్తుతం నిందితులపై ఎన్ డి పి స్ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కుకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు.డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను



నాశనం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# జాతీయ రాజకీయంలోకి నితీష్?

బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయా..? తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువు దీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు.

## సీఎం పదవికి రాజీనామా?



- బిహార్ రాజకీయాల్లో కీలక మలుపు?
- రాజ్యసభకు సీఎం నితీష్‌కుమార్?
- నేడు నామినేషన్ దాఖలు?
- రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం

బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయా..? తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు.ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరపున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు.రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజ కీయాల్లోకి అడుగుపెట్టాల నుకోవ దం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది.

# అలెన్ బౌండరీల సునామీ

### కొట్టుకుపోయిన దక్షిణాఫ్రికా

### చరిత్రాత్మక విజయంతో ఫైనల్లో న్యూజిలాండ్



లీగ్ ఆసాంతం అదరగొట్టి.. ఆఖర్లో తడబడిన దక్షిణాఫ్రికా భారీ మూల్యం చెల్లించుకుంది. సూపర్ 8లో భారత్, వెస్టిండీస్, జింబాబ్వేపై భారీ తేడాతో గెలిచిన.. సఫారీలను న్యూజిలాండ్ చిత్తు చిత్తుగా ఓడించింది. ఓపెనర్ ఫిన్ అలెన్(100 నాటౌట్) బౌండరీల సునామీలో ప్రొటీస్ జట్టు కొట్టుకుపోయింది. 170 పరుగుల లక్ష్య ఛేదనలో అలెన్ చిరస్మరణీయ సెంచరీతో చెలరేగగా.. పొట్టి ప్రపంచకప్‌లో తొలిసారి దక్షిణాఫ్రికాపై విజయంతో చరిత్ర లిఖించింది కివీస్. విన్నింగ్ షాట్‌తో అలెన్ శతకం పూర్తి చేసుకోగా 9 వికెట్ల విజయంతో దర్జాగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది బ్లాక్‌క్యాప్స్.

# ఐపీఎస్‌ల సంఖ్యను 105కు పెంచండి

### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

### మావోయిస్టుల అంశంపై నివేదిక అందజేసిన ముఖ్యమంత్రి

**న్యూఢిల్లీ మార్చి 4 :** తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. పెరిగి పోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాల ర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక భద్రతా అంశాలు, పోలీస్ విభాగం బలోపేతం, మావోయిస్టుల అంశంపై చర్చించారు.ప్రస్తుతం తెలంగాణలో 83 ఐపీఎస్





అధికారులు ఉన్నారని.. వారి సంఖ్యను 105కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో మావోయిస్టుల అంశం, ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు, దక్కిన ఫలితాలు, మావోయిస్టుల లొంగుబాటు, పునరా వాసం తదితర అంశాలపైనా అమిత్ షాకు రేవంత్‌రెడ్డి నివేదికను అందజేశారు.తెలంగాణ నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నది కేవలం 11 మందేనని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు వివరించారు.